ప్రజాశక్తి

శనివారం 15 నవంబర్ 2025 8 పేజీలు




ప్రకాశం బాపట్ల

నాలుగు ఆటిజం కేంద్రాలు మంజూరు

- భవిత కేంద్రాలలో మౌలిక సదుపాయాలు..
- కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్



చినకాకానిలోని ఆటిజం కేంద్రంలో పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లాకు 4 ఆటిజం కేంద్రాలు మంజూరయినట్లు కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ తెలిపారు. శుక్రవారం మంగళగిరి మండలం, చినకాకాని గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఉన్న భవిత సపోర్ట్ సెంటర్ (ఆటిజం)ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ బాపట్ల జిల్లాకు నాలుగు ఆటిజం కేంద్రాలు మంజూరయిన నేపథ్యంలో రాష్ట్రంలో మొదటిసారిగా ఏర్పాటు చేసిన చినకాకానిలోని ఆటిజం సెంటర్‌ను పరిశీలించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 25 భవిత కేంద్రాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. భవిత సెంటర్లకు ఎక్కువ మంది పిల్లలు రావడం జరుగుతుందన్నారు. ప్రతి భవిత సెంటర్లలో సుమారు 40 నుండి 50 మంది పిల్లలు ఉన్నారని, రోజురోజుకూ పిల్లలు ఎక్కువగా భవిత కేంద్రానికి వస్తున్నారని తెలిపారు. ఒక మంచి కాన్సెప్ట్‌తో సమగ్ర శిక్ష అభియాన్ ఇది నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రపంచ బ్యాంక్ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, స్తోమత లేని పిల్లలు బయటికి వెళ్లి ఎక్కువ డబ్బులు ఖర్చు చేసి ఫిజియోథెరపీ చేయించుకోలేరని అలాంటి వారందరూ ఆటిజం సెంటర్లో చేరుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ఈ ఆర్థిక సంవత్సరంలో అదనపు నిధులు మంజూరు చేయడం జరిగిందని, రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా ఎక్కువ నిధులు మంజూరు చేయడం ▶ 2లో

నిధుల్లేక..పనులు మొదలుకాక..

- తుపానుకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు శూన్యం
- మున్సిపాల్టీల్లోనూ తాత్కాలిక పనులకూ నిధుల్లేక సందిగ్ధం
- ఎటూ తేలని పంట నష్టపరిహారం..
- సాయం కోసం రైతుల ఎదురుచూపు
- మొక్కుబడిగా పర్యటన చేసి వెళ్లిన కేంద్ర బృందం



కేంద్ర బృందానికి తుపాను నష్టాల గురించి వివరిస్తున్న కలెక్టర్ రాజాబాబు (ఫైల్)

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మొంథా తుఫాను నష్టాల నుంచి కోలుకునే మార్గం కనిపించడం లేదు. జరిగిన నష్టం నుంచి బయటపడే మార్గం ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారింది. వ్యక్తిగత నష్టాలను అలా ఉంచితే పట్టణాలు, పల్లెలకు మధ్య ఉన్న రోడ్లు, పట్టణాల్లో కనీస మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టం ఎలా పూడ్చాలనేదీ అంతుచిక్కడం లేదు. కారణం ఏ పనులు చేయాలన్నా నిధుల్లేవు. దీంతో ఏ పనులూ చేపట్టడం లేదు. వర్షాలకు నీళ్ల నిలబడ్డ చోట బయటకు తోడేశారు. తర్వాత నీళ్ల వాటంతటవే వెళ్లిపోయాయి. ఇళ్లలో నీళ్ల చేరి వస్తువులన్నీ తడిచిన చోట్ల చాలా నష్టం జరిగింది. బాధితులు అల్లాడిపోతున్నారు. వర్షాలకు పంటలతో పాటు రోడ్లు కూడా దెబ్బతిన్నాయి. మున్సిపల్ పట్టణాల్లో భారీగా నష్టం జరిగింది. ప్రధాన రహదారులు చాలా చోట్ల దెబ్బతిన్నాయి. కొట్టుకుపోయిన చోట్ల మట్టి పోశారు. ఇప్పుడు ఆ మట్టి కూడా పోయింది. గుంటలు తేలాయి. రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ప్రధాన బ్రిడ్జీలపైనా గోతులు పడ్డాయి. వాటిని పూడ్చడం లేదు. ఒంగోలు-కర్నూలు రహదారిలో ప్రయాణించాలంటే ఆ అవస్థలు చెప్పేవి కావు. ఒంగోలు నుంచి పొదిలి వరకూ రోడ్డు అనేక చోట్ల దెబ్బతింది. గుంతలు పడిపోయింది. మర్రిచెట్లపాలెం బ్రిడ్జిపైనా పెద్దపెద్ద గుంతలే. మిగతా రహదారులన్నీ గుంతలు పడ్డాయి. రూ.180 కోట్లకు పైగానే నిధులు కావాలని ఆర్అండ్‌బి శాఖ అంచనా వేసింది. ఇప్పుడు ఆ నిధులు వస్తే తప్ప రోడ్లపై పడ్డ గుంతలు పూడ్చే పరిస్థితి లేదు. ఆర్అండ్‌బీలో టెండర్లు పిలిస్తే ఎవరూ రావడం లేదు. గతంలో ▶ 2లో

కార్మికోద్యమం బలోపేతం దిశగా..

- నేడు, రేపు ఒంగోలులో 'మున్సిపల్ వర్కర్స్' యూనియన్ రాష్ట్ర మహాసభలు
- ఉద్యమ దిశపై మేధోమథనం



ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నయా ఉదారవాద విధానాలు కార్మిక వర్గాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఉద్యోగ భద్రత క్షీణిస్తోంది, కార్మికులకు నిర్దేశించిన కనీస వేతన చట్టం, పని గంటల చట్టం అమలు కావడం లేదు. వేతనాల పెంపు, రెగ్యులరైజేషన్, చట్టబద్ధ హక్కుల సాధన వంటి ప్రాథమిక డిమాండ్లకే కార్మికులు దీర్ఘకాల పోరాటాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో సిఐటియు నేతృత్వంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలు శనివారం, ఆదివారాల్లో ఒంగోలులో జరగనున్నాయి. మున్సిపల్ రంగంలో కార్మిక సమస్యలను సమీక్షిస్తూ, ఉద్యమాన్ని బలోపేతం చేసే దిశగా ప్రణాళికను రూపొందించి.. ఈ మహాసభల్లో చర్చించనున్నారు. భవిష్యత్తు కార్యాచరణ రూపొందించడానికి నాయకత్వ శ్రేణులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

కార్మిక వర్గ స్థితిగతులు..

ప్రైవేటీకరణ కారణంగా సంఘటిత రంగాల్లో యూనియన్లు బలహీనమవుతున్నాయి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, స్కీమ్ వర్కర్లలో అస్థిరత, వేతన అసమానతలు కొనసాగుతున్నాయి. మున్సిపల్, స్వచ్ఛభారత్ కార్మికుల్లో హామీలు నెరవేరకపోవడంతో అసంతృప్తి పెరుగుతోంది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా తాత్కాలిక పద్ధతిలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుల తొలగించడం పరిపాటిగా మారుతోంది. అధికారం ఉన్న రాజకీయ పార్టీలకు చెందిన నేతలు తమకు అనుకూలమైన వ్యక్తులను నియమించడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ కారణంగా పారిశుధ్య కార్మికులు తీవ్ర అభద్రతాభావానికి గురవుతున్నారు. వేలాది మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న వేతన సమస్యలు, భద్రతా ఔట్‌సోర్సింగ్ దోపిడీ నేపథ్యంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 15వ మహాసభలు జరగనున్నాయి. రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన సుమారు 400 మంది ప్రతినిధులు, సీఐటీయూ రాష్ట్ర నాయకత్వం, మున్సిపల్ యూనియన్ ప్రధాన నాయకులు హాజరవుతారు

హామీల జోరు - కూటమి ప్రభుత్వ తీరు

ప్రస్తుత కూటమి ప్రభుత్వానికి మున్సిపల్ కార్మికులు అనేకసార్లు వినతిపత్రాలు సమర్పించినా, సమస్యల గురించి పలు మార్లు రాయబారం నడిపినా స్పందన ఏ మాత్రం లేకపోవడం గమనార్హం. జూలై 12-21 మధ్య జరిగిన రాష్ట్రవ్యాప్త సమ్మెపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కూడా పూర్తి పరిష్కారం చూపలేదు. ఇంజినీరింగ్ విభాగంలో కొంతమేర వేతనాల పెంపు తప్ప మిగతా డిమాండ్లపై ఎలాంటి నిర్ణయం రాలేదనే అసంతృప్తి కార్మికుల్లో కొలువై వుంది.

కోవిడ్ కార్మికులకు తీవ్ర అన్యాయం..

కోవిడ్ అత్యవసర సమయంలో ముందుకు వచ్చి పనిచేసిన కార్మికులకు కనీస వేతనం కూడా ఇవ్వకపోవడం తీవ్ర విమర్శలకు దారితీసింది. కేవలం రూ.10 వేలు చెల్లించడం పట్ల యూనియన్ ఆందోళన వ్యక్తం చేసింది. రెగ్యులర్ వర్కర్ల డీఏ బకాయిలు, సరెండర్ లీవుల చెల్లింపులు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నాయి. వరదలు, తుఫాన్ సమయంలో అదనపు పని చేయించుకుంటూనే, భద్రత పరికరాలు ▶ 2లో

చిన్నారులకు ఎస్పీ శుభాకాంక్షలు



చిన్నారులకు చాక్లెట్లు ఇస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

బాలల దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని సోనియాగాంధీ నగర్ అంగనవాడీ స్కూల్ చిన్నారులు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారితో ఆప్యాయంగా ముచ్చటించి, చాక్లెట్లు పంచి, చిన్నారులతో కరచాలనం చేశారు. చిన్నారులందరికీ ఎస్పీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

జూన్ నాటికి 'వెలిగొండ' పూర్తి: జేసీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

వచ్చే ఏడాది జూన్ నాటికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడం ప్రభుత్వ లక్ష్యమని ఆర్ గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం నాడు పులుసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును ఆయన పరిశీలించారు. అనంతరం వెలిగొండ పరిధిలోని అన్ని శాఖల అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో సొరంగ మార్గంలో లైనింగ్ పనులు పెండింగ్ ఉన్నాయని, జనవరి నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఫీడర్ కెనాల్ లైనింగ్ పనులు ఫిబ్రవరి నాటికి పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. తీగలేరు కెనాల్, గొట్టిపడియ ఈస్టర్ కెనాల్ వర్కులు జరుగుతున్నాయని, ఈస్టర్ కెనాల్ లో60 శాతం పనులు పూర్తయ్యాయని 40 శాతం పనులు కావాల్సిందని అన్నారు. ఆర్అండ్ఆర్ కాలనీలలో కొన్ని వర్కులు పెండింగ్ ఉన్నాయని, ఇడుపూరులో వర్కులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. దేవరాజుగట్టు, వేములకోటలలో దేవాలయాలు, స్కూల్స్, డ్రైనేజీలు పెండింగ్‌లో ఉన్నాయని, అవి ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు. వేములకోటలో కొంచెం పట్టాలు పెండింగ్ ఉందని, ప్రజలందరి సమక్షంలో న్యాయంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. 726 పట్టాలకు గాను 600 పట్టాలు రెడీగా ఉన్నాయని, పది రోజుల్లో కలెక్టర్ చేతుల మీదుగా అందరికీ న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారు.



ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న జేసీ

నిధుల్లేక.. పనులు మొదలుకాక..

(మొదటిపేజీ తరువాయి)

బిల్లులు ఇవ్వనందున నష్టాల పాలవుతున్నామని కాంట్రాక్టర్లు లబోదిబోమంటున్నారు. జాతీయ రహదారుల పైనే పలుచోట్ల గుంతలు పడ్డాయి. వాటికి నిర్మాణ సంస్థలు మరమ్మతులు చేపట్టాల్సి ఉంది. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఫ్లైఓవర్ల కింద సర్వీసు రోడ్లు పలు చోట్ల దెబ్బతిన్నాయి. వాటిని నిర్మాణ సంస్థలు పట్టించుకోవడం లేదు. పట్టణాల్లో రోడ్లు కొట్టుకుపోయాయి. కాలువలూ దెబ్బతిన్నాయి. తక్షణం రూ.10 కోట్లకు పైగా నిధులు కావాలని అంచనా వేశారు. వర్షాలకు మునిగిన చోట్ల ప్రొక్లెయినర్లతో గండ్లు పెట్టారు. తర్వాత వాటిన సరిచేయాలి. కాలువలు నిర్మించాల్సి ఉంది. ముంపునకు కారణాలు అన్వేషించారు. ఆయా ప్రాంతాల్లో పనులు చేపట్టాలి. ముంపునకు గురైన కాలనీల్లోనూ తాత్కాలిక పనులు చేపట్టాల్సి ఉంది. అయితే ఎక్కడా ఏ పనులూ మొదలు కాలేదు. నిధుల్లేక ముందుకు సాగడం లేదు. అధికారులు కూడా నివేదికలు తయారు చేసి పెట్టారు. కేంద్ర బృందానికి ఇచ్చారు. డబ్బులు వస్తే పనులు చేపట్టాలి. లేకుంటే వదిలేయడమే అంటున్నారు. పంట నష్టాలపైనా ఏమీ తేల్లేదు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వానికి నివేదించారు. చేతికందే దశలో పంటలు పోయాయి. సాయం కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. నిధుల విషయంపై జిల్లాకు వచ్చిన సిఎం చంద్రబాబుకూ ఎమ్మెల్యేలు మొరపెట్టుకున్నారు. అన్నీ కొట్టుకుపోయాయని, ఏ పనులు చేపట్టాలన్నా నిధుల్లేవని వాపోయారు. చూద్దాం.. చేద్దామంటూ సిఎం చంద్రబాబు సమాధానం చెప్పినట్లు సమాచారం. భారీ నష్టం జరిగినా తాత్కాలిక పనులకు కూడా శాఖల్లో నిధుల్లేవు. ఏ పనులు చేపట్టాలన్నా భయపడుతున్నారు. కాంట్రాక్టర్లతో పనులు చేయిస్తే బిల్లుల కోసం ఒత్తిళ్ల ఇప్పటికే తీవ్రమైన నేపథ్యంలో ఈ పరిస్థితి నెలకొంది. ఇక కేంద్ర బృందం మొక్కుబడిగా జిల్లాలో పర్యటించి వెళ్లింది. నివేదికలు ఇచ్చారు. ఇప్పుడు కేంద్రం నుంచి వస్తేనే పనులు చేపడతారా? అనేదీ ఆలోచించాలి. ఇక వెలుగొండ సొరంగాల్లో పనులు ఆగిపో యాయి. మంత్రి నిమ్మల రామానాయుడు రెండు సార్లు పర్యటించారు. పనులు చేపట్టారు. భారీ పనులు కావడంతో అవి ప్రస్తుతం నిధులతో పనిలేకుండా చేపట్టారు. ఏదేమైనా నిధులు లేకుండా తాత్కాలిక పనులు కూడా మొదలయ్యే పరిస్థితి లేదు.

కార్మికోద్యమం బలోపేతం దిశగా..

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వకపోవడం కార్మికుల ప్రాణాలకు ప్రమాదకరమని ఆందోళన కార్మికుల్లో ఉంది.

పెరిగిన బాధ్యతలు.. తగ్గుతున్న గౌరవం

మున్సిపల్ సరిహద్దులు విస్తరించడంతో పాటు నగర జనాభా పెరుగుతూనే ఉన్నా.. కార్మికులకు వేతన పెంపు, భద్రతా చర్యలు, ఉద్యోగ భరోసా వంటి అంశాల్లో మెరుగుదల జరగకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. నగరాల శుభ్రత, పారిశుద్ధ్య సేవలు, తుఫానులు–వరదల్లో అత్యవసర కార్యకలాపాలు ముందు వరుసలో పనిచేసేది వీరే అయినా, ప్రభుత్వాలు వారి కష్టాలను గుర్తించకపోవడం బాధాకరమని అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి.

రెండు రోజుల పాటు జరిగే ఈ మహాసభల్లో,ఉద్యోగ భద్రత వేతన సవరణ,అవుట్సోర్సింగ్ రద్దు,రెగ్యులరైజేషన్, డీఏ బకాయిల విడుదల,భద్రత పరికరాల సరఫరా వంటి సమస్యలపై మహాసభలో చర్చించే వీలుంది.

నేడు ఏపి మున్సిపల్ వర్కర్స్ ర్యాలీ, బహిరంగ సభ

రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని శనివారం ఉదయం 10 గంటలకు మున్సిపల్ కార్యాలయం నుంచి కొత్తకూరగాయల మార్కెట్ వరకు ప్రదర్శన నిర్వహిస్తారు. అనంతరం మార్కెట్ వద్ద బహిరంగ సభ జరుగుతుంది. మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు కె.నాగభూషణం అధ్యక్షతన జరిగే బహిరంగ సభలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ పి గోపిమూర్తి, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎ.వి నాగేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వి ఉమామహేశ్వరరావు, మున్సిపల్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు ముఖ్యవక్తలుగా పాల్గొంటారు. మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి యం రమేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పి కల్పన, సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ టి మహేష్, మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, మున్సిపల్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కె సుబ్బరాయుడు తదితరులు పాల్గొంటారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

చిల్డ్రన్స్ డే సందర్భంగా దర్శి పట్టణంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో విద్యార్థులకు నోట్ బుక్స్, రైటింగ్ ప్యాడ్‌లు, పెన్నులు మరియు స్వీట్లు పంపిణీ చేశారు. శుక్రవారం జరిగిన చిల్డ్రన్స్ డే వేడుకల సందర్భంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదర్శంతో దర్శి పోలీసులు దర్శి పట్టణంలోని బీసీ వెల్ఫేర్ హాస్టల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవసరమైన నోట్‌బుక్కు, రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు, స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి సీఐ వై రామారావు, ఎస్ఐ ఎం మురళి, సిబ్బంది పాల్గొన్నారు. వారు విద్యార్థులతో స్నేహపూర్వకంగా మసలుకుని, వారి భవిష్యత్తు లక్ష్యాలపై మార్గదర్శకత్వం అందించారు. సుమారు 60 మంది విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లు, నోట్ బుక్స్, స్వీట్లు పంపిణీ చేశారు.



బీసీ హాస్టల్లో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దర్శి సీఐ వై రామారావు, ఎస్ఐ ఎం.మురళి

వరుడికి ఎమ్మెల్యే శివప్రసాదరెడ్డి ఆశీర్వాదం

ప్రజాశక్తి-తాళ్లూరు

తాళ్లూరు మండలం నాగంబోట్లపాలెం గ్రామంలో షేక్ రఫీ కుమారుడు అజయ్ కలాం పెళ్లి కుమారుని చేయు కార్యక్రమంలో దర్శి శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

న్యూమోనియా వ్యాధిగ్రస్తులను గుర్తించండి

ప్రజాశక్తి-కొనకనమిట్ల: గ్రామాలలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలు సర్వే నిర్వహించి న్యూమోనియా వ్యాధిగ్రస్తులను గుర్తించాలని కొనకనమిట్ల ప్రాథమిక వైద్యాధికారి కె విజయకుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ, ఆరోగ్య కార్యకర్తలకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు దగ్గు, జలుబు తగ్గకుండా ఉన్నట్లయితే అలాంటి వారిని సర్వే చేసి నివేదికను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందించాలన్నారు. కుష్టు వ్యాధిపై కూడా సర్వే నిర్వహించాలన్నారు. 5 సంవత్సరాలలోపు ఉన్న పిల్లలకు ఊపిరితిత్తుల సంబంధించిన వ్యాధిగ్రస్తులను కూడా గుర్తించాలన్నారు. ఈ సర్వే ఈనెల 17 నుంచి 30వ తేదీ వరకు జరుగుతుందని వైద్యాధికారి తెలిపారు.

నాలుగు ఆటిజం కేంద్రాలు మంజూరు

(మొదటిపేజీ తరువాయి)

జరుగుతుందన్నారు. ఈ సెంటర్‌ను అభివద్ధి చేయడం రాష్ట్ర ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం బాధ్యతని, ప్రతి మండలంలో భవిత సెంటర్లలో సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పీఎంశ్రీ సెంటర్లో ఉన్న ఆటిజం కేంద్రాలను త్వరగా అందుబాటులోకి తీసుకొచ్చి పిల్లలకు మేలు చేసే పనిలో ఉన్నామని, డీఈఓ సమగ్ర శిక్ష అభియాన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, రాష్ట్ర ప్రభుత్వానికి అడ్వైజర్‌గా ఉన్న రామకమల్ చేస్తున్నటువంటి కషిని ప్రణాళికను గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన కేంద్రాలను కూడా విద్యా శాఖ కార్యదర్శి, పాఠశాల విద్య కమిషనర్, డైరెక్టర్ సమగ్ర శిక్ష వారి సహకారంతో జిల్లా లోని నాలుగు ఆటిజం సెంటర్లను అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. అనంతరం స్కూల్‌లో నిర్వహించిన ఖోఖో క్రీడాకారులను కలెక్టర్ పరిచయం చేసుకుని ఖోఖో ఆటను కలెక్టర్ ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లి దేశ అభివద్ధిలో పాల్గొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పిల్లలందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డిఇఒ పురుషోత్తం, సమగ్ర శిక్ష అభియాన్ ఈఈ నాగజ్యోతి, ఏఈ రాజేష్, కోఆర్డినేటర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.



నాయీ బ్రాహ్మణుల అభివాదం

కార్తీక వన సమారాధన

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు పట్టణ క్షౌరశాలల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలు సమీప గ్రామమైన కందులూరు గ్రామంలోని విఆర్ఎన్కె గ్రీన్ సిటీలో నాయీ బ్రాహ్మణ కార్తీక వన సమారాధన కార్యక్రమం 2 వేల మందితో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివ, శ్రీశైల దేవస్థానం పాలకమండలి సభ్యులు ఉప్పుటూరి బాల గురుస్వామి, రాజ్యలక్ష్మి, జూనియర్ సివిల్ జడ్జి నాదెండ్ల రామచంద్రరావు, నాయీ బ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పిల్లోట్ల సుధాకర్, విఆర్ఎన్కె గ్రీన్ సిటీ వెంచర్ అధినేత వల్లూరి వెంకటరామయ్య, ప్రకాశం జిల్లాలోని నాయీ బ్రాహ్మణ సంఘీయులు హాజరయ్యారు.

బస్సుల సంఖ్య పెంచాలి: ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి- కనిగిరి

ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కనిగిరి డిపో కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం కనిగిరి ఆర్టీసీ డిపో ప్రాంగణంలో గేటు మీటింగ్ నిర్వహించారు. ఈ గేటు మీటింగ్‌లో సీఐటీయూ మండల కమిటీ కన్వీనర్ పి నరేంద్ర, ఎస్‌డబ్ల్యూఎఫ్ జిల్లా అధ్యక్షులు పి శ్రీనివాసరావు, డిపో అధ్యక్షులు ఎస్‌డి పీరావలి, సహాయ కార్యదర్శి ఏ రమేష్ పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకంలో భాగంగా పని భారం తగ్గించి, బస్సుల సంఖ్య పెంచాలని కోరారు. స్త్రీ శక్తి పథకం వల్ల అధిక రద్దీ ఉంటుందని, కొత్త నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. స్త్రీ శక్తి పథకం వల్ల అక్రమంగా సస్పెండ్ చేసిన కార్మికులను విధులలోకి తీసుకోవాలని, అన్ని కేటగిరిలలో ప్రమోషన్లను ఇవ్వాలని అన్నారు. విద్యుత్తు బస్సుల నిర్వహణ ఆర్టీసీకే కేటాయించాలన్నారు. కార్యక్రమంలో యువి ఆంజనేయులు, పి రాంబాబు, ఎం అంకంరావు, సిహెచ్ఎన్ రావు, కేఎంఎస్ రావు, ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాలలకు ఆట వస్తువుల అందజేత

ప్రజాశక్తి-దర్శి

బాలల దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ దర్శి స్నేహ ఆధ్వర్యంలో దర్శి మునిసిపాలిటీ పరిధిలోని శివరాజ్ నగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాలబాలికలకు ఆడుకోవడానికి రూ.7000 విలువగల మూడు క్యారం బోర్డులు, 10 షటిల్ బ్యాట్లు, 2 స్కిప్పింగ్ తాళ్లు మొదలగు ఆట వస్తువులను ఉచితంగా అందజేశారు. ఈ ఆట వస్తువులను దర్శి స్నేహ క్లబ్ సభ్యులు అచ్చునాల వెంకట కోటేశ్వరరావు, చేరెడ్డి ఇక్కరెడ్డి ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి కేదారి మాలకొండయ్య, స్కూల్ ప్రధానోపాధ్యాయులు ధనిరెడ్డి వెంకటరెడ్డి, లయన్స్ జిల్లా మార్కెటింగ్ చైర్‌పర్సన్ కల్లూరి విద్యాసాగర్‌రెడ్డి, సీనియర్ లయన్ బూదాటి ఆంజనేయులు, క్లబ్ సెక్రటరీ పానుగంటి సత్యనారాయణగుప్తా, క్లబ్ సభ్యులు యెనుముల నరసారెడ్డి అంబటి గోవిందరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యకు పరిష్కారం మా బాధ్యత: ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమం జరిగింది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య తమ పార్టీకి అత్యంత ప్రాధాన్యమైనదని అన్నారు. ప్రజల సమస్యలను వినేందుకు, వాటికి తక్షణ పరిష్కార మార్గాలు సూచించేందుకు ఎరిక్షన్‌బాబు ప్రత్యేకంగా సమయం కేటాయించడం ప్రజలకు సంతృప్తిని కలిగించింది. రహదారులు, నీటి సమస్యలు, పింఛన్లు, హౌసింగ్, విద్యుత్ సంబంధిత ఇబ్బందులు వంటి పలు అంశాలపై అర్జీలు పెద్ద సంఖ్యలో స్వీకరించారు.

ఘనంగా బాలల దినోత్సవం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

బాలల దినోత్సవం సందర్భంగా శుక్రవారం రోజు పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట ప్రభుజీ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని అన్నారు. స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా నెహ్రూ పనిచేసి మన దేశానికి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. నెహ్రూజీ చూపిన మార్గంలో విద్యార్థులంతా నడిచి ఈ పాఠశాలకు, దేశానికి మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యా కమిటీ చైర్మన్ కే కృష్ణయ్య మాట్లాడుతూ నెహ్రూజీ చదువుకునే రోజుల్లో టీవీలు, సెల్ ఫోన్లు లేవని, అయినా వారి గురువులు నేర్పిన విద్యను నేర్చుకొని లా చదివి తర్వాత స్వతంత్ర భారతానికి మొదటి ప్రధానిగా ప్రజలకు ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. నేటి విద్యార్థులంతా గురువులు నేర్పిన విద్యను నేర్చుకొని మంచి మార్గాన నడవాలని, అప్పుడే నెహ్రూజీకి వారసులవుతారని అన్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ప్రసంగించారు. ఆటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులందరికీ స్వీట్స్ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట ప్రభుజి, విద్యా కమిటీ చైర్మన్ కే కృష్ణయ్య, సీనియర్ ఉపాధ్యాయులు ఎం కోటేశ్వరరావు, ఎం లక్ష్మీనారాయణ, సిహెచ్ మల్లికార్జున, శివ రామాంజనేయులు, ఏసోబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



నెహ్రూకు నివాళి అర్పిస్తున్న పుల్లలచెరువు జడ్‌పి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ కృష్ణయ్య

యర్రగొండపాలెం: యర్రగొండపాలెం పట్టణంలోని ముద్ర హైస్కూల్‌లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ సాయికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సాయికుమార్‌రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని అన్నారు. వారిలో ఉన్న ప్రతిభను వెలికితీసి, సరైన దిశగా నడిపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. దేశాభివృద్ధిలో జవహర్‌లాల్ నెహ్రూ సేవలను ఆయన స్మరించారు. అనంతరం వివిధ సాంస్కృతిక, క్రీడా పోటీలను నిర్వహించగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులతో కలిసి బంగారు బాల్యం ప్రతిజ్ఞ చేశారు. అనంతరం నెహ్రూ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నారాయణమ్మ, స్కూల్ సెక్రటరీ నాగార్జునరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పామూరు: బాలల దినోత్సవం సందర్భంగా రావిగుంటపల్లి రంగన్న వారి స్కూల్లో భారత మాజీ ప్రధాని నెహ్రూ చిత్రపటానికి పూలతో వందన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సూపర్‌వైజర్ పార్వతి మాట్లాడుతూ నెహ్రూకు బాలలంటే ఇష్టమని అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలు 14 నుంచి 20 వరకు నిర్వహిస్తారని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలను వారి హక్కులను గౌరవించాలని కోరారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ మోమిన్, వెల్ఫేర్ అసిస్టెంట్ రమాదేవి, ఏఎన్ఎం నాగలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు మంజుల, సుహాసిని, అన్నపూర్ణమ్మ జయలక్ష్మి, సహాయకురాలు సౌందర్య, గ్రామంలో తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

దర్శి: తూర్పువీరాయపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 136వ జయంతి ఉపాధ్యాయులు అట్లూరి రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలోని 200 మంది విద్యార్థులతో గులాబీల ప్రదర్శన చేయించారు. ఈ కార్యక్రమంలో 8వ తరగతి విద్యార్థి సంఘం చిన్న కవితను చదివి వినిపించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు పి వెంకట్రావు మాట్లాడుతూ జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాలను, ఆకాంక్షలను నేటి విద్యార్థులు నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, ఎం వెంకటాచలం, వి రవిబాబు, ఐ వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

గిద్దలూరు: స్థానిక స్ప్రింగ్ బోర్డు స్కూల్‌లో బాలల దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహ భరితంగా, ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ మణి చైతన్య, పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశపు తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు బాలలంటే అమితమైన ఇష్టమని అన్నారు. అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. చిన్నారులు నృత్యాలు, పాటలతో, నెహ్రూ వేషధారణలో ముచ్చటగా కనిపించి అందరి దృష్టిని ఆకర్షించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజేతలకు పాఠశాల ప్రిన్సిపాల్ జాడి శ్వేత బహుమతులు అందజేశారు.

కనిగిరి: కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని గిరిజన బాలుర పాఠశాలలో జాతీయ బాలల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనిగిరి డివిజన్ డెవలప్మెంట్ ఆఫీసర్ కే శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గురుస్వామి రెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

పొన్నలూరు: మండల కేంద్రమైన పొన్నలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవం నిర్వహించారు. ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి రవిచంద్రబాబు మాట్లాడారు.

పీసీపల్లి: జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశ దార్శనికులని అని పెదఇర్లపాడు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఎస్ఎ సుభాన్ అన్నారు. భారతదేశ తొలి ప్రధాని నెహ్రూ 137వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాన్ మాట్లాడుతూ పంచవర్ష ప్రణాళికలను మొట్టమొదట ప్రవేశపెట్టి దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించేందుకు కృషి చేశాడని అన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థులు నెహ్రూను ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వెంగళాయపల్లి ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం స్వర్ణ రమణయ్య ఆధ్వర్యంలో నెహ్రూ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.

సంతనూతలపాడు: మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూను విద్యార్థులూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలాకు చేరుకోవాలని డిప్యూటీ డీఈఓ చంద్రమౌళీశ్వర్ అన్నారు. మండలంలోని మంగమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తూగుట్ల బిక్షాలు అధ్యక్షతన బాలల దినోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒంగోలు డివిజన్ ఉపవిద్యాశాఖాధికారి చంద్రమౌళీశ్వర్, మండల విద్యాశాఖాధికారి వెంకారెడ్డి హాజరయ్యారు. నెహ్రూ తన పంచశీల సూత్రాలతో ప్రపంచ ప్రజల మనసులను గెలుచుకున్నారని, పంచవర్ష ప్రణాళికలతో భారతదేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ప్రధానోపాధ్యాయుడు బిక్షాలురెడ్డి పాఠశాల ప్రగతిని వివరించారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు మధ్యాహ్న భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పామూరు: విద్యార్థులు ఆరోగ్యంగా, క్రమశిక్షణ, నైతిక నైపుణ్యతతో అభివృద్ధి చెందాలని యుటిఎఫ్ మాజీ నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు అన్నారు. చిల్డ్రన్స్ క్లబ్ తరపున నవంబర్ 14న పామూరు పట్టణంలో విద్యార్థులకు క్విజ్, వక్తృత్వ పోటీలు ఆదివారం వడ్డీపాలెం స్కూల్లో నిర్వహించారు. విజేతలకు బహుమతులు ఇచ్చారు. జేవీవీ నాయకులు కాలే శంకర్ జంక్ ఫుడ్‌కు, కూల్ డ్రింక్స్‌కు దూరంగా ఉండాలని, ఐద్వా జిల్లా నాయకురాలు సయ్యద్ షమీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బహుమతులు యుటిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ తిప్పారెడ్డి స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ శ్రీనివాసరావు, టి అరుణ, బివి లక్ష్మి, కిషోర్, ఐద్వా టౌన్ కార్యదర్శి ధనలక్ష్మి, ఉపాధ్యక్షురాలు ఎస్డి ఖాదర్ నిషా, ఎస్‌డి రమీజా పాల్గొన్నారు.



ట్రైసైకిల్ పంపిణీ చేస్తున్న ఎరిక్షన్‌బాబు

ప్రజా దర్బార్‌లో వికలాంగుడికి తక్షణ సాయం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో మానవత్వం మెరిసిన అరుదైన ఘటన చోటుచేసుకుంది. పట్టణానికి చెందిన దివ్యాంగుడైన షేక్ మాబుసుభాని పక్షవాతంతో బాధపడుతూ తనకు ట్రై సైకిల్ అవసరం ఉందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబుకు అర్జీ అందజేశాడు. అర్జీ అందుకున్న వెంటనే ఎరిక్షన్‌బాబు స్పందించి పంచాయతీ కార్యదర్శి రామ సుబ్బయ్యను సంప్రదించి అందుబాటులో ఉన్న ట్రై సైకిల్‌ను వెంటనే ఏర్పాటు చేయించారు. కొద్ది నిమిషాల్లోనే ట్రై సైకిల్‌ను తెప్పించి అదే ప్రజా దర్బార్ వేదికపై ఎరిక్షన్‌బాబు స్వయంగా సుభానికి అందజేయడం అందరినీ ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సాయం కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి రాకూడదని అన్నారు. ముఖ్యంగా దివ్యాంగుల సమస్యల పరిష్కారంలో ఆలస్యం అనేది అస్సలు ఉండకూడదన్నారు. తక్షణ సాయం అందించిన ఎరిక్షన్ బాబుకు షేక్ మాబు సుభాని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, టీడీపీ మండల అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, టీడీపీ నాయకులు మంత్రునాయక్, శనగా నారాయణరెడ్డి, షేక్ మస్తాన్‌వలి, కంచర్ల సత్యనారాయణ గౌడ్, పయ్యావుల ప్రసాద్, చెవుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

30 వరకూ పక్కా గృహాల మంజూరు సర్వే

ప్రజాశక్తి-కనిగిరి

గ్రామీణ ప్రాంతంలో సొంత స్థలం ఉండి ఇల్లు లేని పేదలకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(గ్రామీణ) పథకం కింద గృహాలు మంజూరు చేసేందుకు సర్వే చేసేందుకు ఆదేశాలు వచ్చాయని, గృహ నిర్మాణ శాఖ కనిగిరి డిఈ కోటిరెడ్డి శుక్రవారం తెలిపారు. కనిగిరి నియోజకవర్గంలోని అన్ని గ్రామీణ ప్రాంతాలలో ఇల్లు లేని పేదలను గుర్తించి గృహాలు మంజూరు చేసేందుకు గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో కేంద్రం సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రాంతాలలో సొంత స్థలం ఉండి గృహం మంజూరు కావాలనుకున్నావారు జాబ్ కార్డు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఎకౌంటు ఖాతా నకలుతో ఇంజనీరింగ్ అసిస్టెంట్ లేదా అసిస్టెంట్ ఇంజనీర్ వారిని కలిసి ఈ సర్వే ప్రక్రియకు సహకరించాలని కోరారు.

సొసైటీ బ్యాంక్ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి-పీసీ పల్లి

ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మరియు పిసి పల్లి సొసైటీ బ్యాంక్ పథకాలపై శుక్రవారం కళారూపాలు ద్వారా అవగాహన కల్పించారు. బంగారంపై రుణాలు, రైతు రుణాలు, గురించి ఎడ్లపల్లి చిరంజీవి కళాబృందం వారు మండలంలోని గ్రామాల్లో పర్యటించి నాటికల రూపంలో, పాటల రూపంలో ప్రచారం చేస్తున్నట్లు చైర్మన్ పరిమి ఈశ్వరయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసి పల్లి సొసైటీ సీఈవో బాషా, అసిస్టెంట్ పాచ్చా హుస్సేన్ రైతులు పాల్గొన్నారు.

16న 'గాండ్ల' కార్తీక వన మహోత్సవం

ప్రజాశక్తి-పొదిలి

ఈ నెల 16వ తేదీ ఆదివారం పొదిలి పట్టణంలోని గోశాలలో అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం మహోత్సవం నిర్వహిస్తున్నట్లు అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు, గాండ్ల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు గోమాత పూజా కార్యక్రమం, మహాశివ పంచామృతాభిషేకంతో కార్యక్రమం ప్రారంభం అవుతుందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, వసంతలక్ష్మి, రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు, పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు.



ప్రమాణ స్వీకారం చేస్తున్న టిడిపి నాయకులు

కార్యకర్తల కృషి అభినందనీయం

ప్రజాశక్తి - పంగులూరు

గ్రామస్థాయి నుంచి టిడిపి ప్రతిష్టతకు కార్యకర్తలు చేస్తున్న కృషి అభినందనీయమని, తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముకలని పార్టీ పరిశీలకులు పఠాన్ షమీంఖాన్ తెలిపారు. మండల పరిధిలోని ముప్పవరం టిడిపి కార్యాలయంలో మండల, గ్రామ కమిటీలు, క్లస్టర్ ప్రతినిధులు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. టిడిపి మండల అధ్యక్షుడిగా రావూరి రమేష్ బాబు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలుగా గుంటుపల్లి రాధా రాణి, తెలుగు యువత అధ్యక్షుడిగా జొన్నలగడ్డ బంగారు రాజు, తెలుగు రైతు అధ్యక్షుడిగా గుదిబండ్ల చిన్నఆదిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడిగా సుబ్బయ్య, ఎస్‌సి సెల్ అధ్యక్షుడిగా అద్దేపల్లి యోహన్,కమిటీల సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పాల డెయిరీ మాజీ చైర్మన్ బాలిన రామసుబ్బారావు, కుక్క పల్లి ఏడుకొండలు, గుర్రం ఆదిశేకర్, చింతల సహదేవుడు, ముప్పవరం, కొండ మంజులూరు, కోటపాడు, తూర్పు కొప్పెరపాడు సొసైటీల అధ్యక్షులు అల్లమనేని బ్రహ్మానందస్వామి, బత్తుల వెంకట్రావు, రావుల సింగరకొండ, గొల్లపూడి ఆంజనేయులు, పూనాటి రామాంజనేయులు, వెనుకపాటి శ్రీనివాసరావు, గొట్టిపాటి కాజా స్వామి, నార్ని శ్రీనివాస్ రావు, కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, కోమటి ప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్మిత్

చిరుధాన్యాలకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-బాపట్ల

కుటీర పరిశ్రమగా చిరుధాన్యాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని బాపట్ల వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల అసోసియేటెడ్ డిడి స్మిత్ తెలిపారు. వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో చిరుధాన్యాల ఆగ్రో ప్రాసెసింగ్ పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు అనే అంశంపై రైతులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్మిత్ మాట్లాడుతూ చిరుధాన్యాలు (మిల్లెట్స్) తక్కువ ఖర్చుతో, తక్కువ కాలంలో పండే పంటలని తెలిపారు. రైతులకు మంచి లాభదాయకంగా ఉంటయాని తెలిపారు. ఇవి ఎముకలను బలపరచటం, మలబద్ధకాన్ని తగ్గించడం, జీర్ణ ప్రక్రియను మెరుగుపర్చటంలో సహాయ పడతాయన్నారు. చిరుధాన్యాల ప్రాసెసింగ్ విధానాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మిల్లెట్స్ ప్రాసెసింగ్ నిపుణులు విష్ణువర్ధన్, విభాగాధిపతులు జి. రవిబాబు, బి. శ్రీనివాసులరెడ్డి, కెవిఎస్. రామిరెడ్డి, ఎస్. విష్ణువర్ధన్, కె. లావణ్య తదితరులు పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

వజాశక్తి -పర్చూరు

ఇరువర్గాల మధ్య రాజీ పడదగ్గ కేసులను లోక్ అదాత్ లో పరిష్కరించుకొనేలా చూడాలని జూనియర్ సివిల్ జడ్జి పి. శాంతి పోలీస్ అధికారులను కోరారు.స్థానిక కోర్టు భవనాల సముదాయంలో పర్చూరు,కారంచేడు, ఇంకొల్లు ,యద్దనపూడి పోలీస్ స్టేషన్లో పరిధిలో రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరు వర్గాలతో మాట్లాడి రాజీ పడే విధంగా చూడాలని తెలిపారు. డిసెంబర్ 13న జాతీయ లోక్‌దాలల్ కోర్టు భవనాల సముదాయంలో నిర్వహిస్తున్నట్లు జూనియర్ జడ్జి తెలిపారు.లోకదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ట్రైనీ ఎస్ఐ గోపి, కోర్టు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులకు అండగా ఉంటా : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - చీరాల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల కోర్టు భవన సముదాయ ప్రాంగణంలో నిర్మించిన న్యాయవాదుల కమ్యూనిటీ హాలును ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య శుక్రవారం ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో రూ.20 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాలును నిర్మించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. న్యాయవాదులకు మరిన్ని సౌకర్యాలు అందించే దిశగా కషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్యను చీరాల బార్ అసోసియేషన్ ప్రతినిధులు, కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు,కమిషనర్ రషీద్, వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య, చీరాల న్యాయవాద సంఘం అధ్యక్షుడు రమేష్ బాబు, సీనియర్ న్యాయవాదులు బండారుపల్లి హేమంత్ కుమార్, కర్నేటి రవి, పుల్లయ్య నాయుడు, టిజె. సాయిబాబు, జి. స్నేహ, మున్సిపల్ డిఇ రఘురాం పాల్గొన్నారు.

సాన్నపు గదుల నిర్మాణానికి శంకుస్థాపన

చీరాల తీర ప్రాంత అభివద్ధిపై ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య దృష్టి సారించారు. అందులో భాగంగా శుక్రవారం తీరంలో విస్తతంగా పర్యటించారు. రామాపురం సముద్రతీరంలో పర్యాటకుల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో నిర్మిస్తున్న స్నానగదులు, వాష్‌రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. వాడరేవు నుంచి పొట్టిసుబ్బయ్యపాలెం వరకూ త్వరలో నిర్మించనున్న ఫోర్‌వే రహదారి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ ఇటీవల తుపాను ప్రభావంతో చీరాల సముద్రతీరం తీవ్ర నష్టం చవిచూసిందని, కేంద్ర బందం పరిస్థితిని పరిశీలించి నివేదికను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేసినట్లు తెలిపారు. తీర ప్రాంతానికి వచ్చే పర్యాటకులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు రెండు కోట్ల రూపాయల నిధులతో చేపడుతున్న పనులు త్వరలో పూర్తి చేస్తామన్నారు. అనంతరం చీరాల మండలం గవినివారిపాలెంలో యూనియన్ బ్యాంక్ చీరాల శాఖను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ పర్యటనలో మున్సిపల్ మించాల సాంబశివరావు, ఎఎంసి చైర్మన్ కౌతారపు జనార్ధన్, జనరల్ మేనేజర్ భాస్కరరావు, రీజినల్ హెడ్‌లు రవికుమార్, రామలింగేశ్వరరావు, శ్రీనివాసరావు, పిక్కి నారాయణ, మల్లి రామకష్ణ, దోగి పర్తివాలకష్ణ, కీర్తి పూర్ణ, గంజి పురుషోత్తం, నక్కల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికుల నిరసన

ప్రజాశక్తి -రేపల్లె



నిరసన తెలుపుతున్న కార్మికులు

ఆర్‌టిసి కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ రేపల్లె డిపో కార్యదర్శి ఎన్‌వి. సాగర్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీశక్తి పథకం ద్వారా వస్తున్నా సమస్యలు, ఇతర ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం నిరసన తెలిపార. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీశక్తి పథకానికి సరిపడాలని బస్సులు లేవన్నారు. అధికమంది ప్రయాణికులు ఎక్కడం వల్ల బస్సులు మరమ్మతులకు గురవుతున్నట్లు తెలిపారు. ఆ బాధ్యతను డ్రైవర్లపై వేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఆర్‌టిసి కార్మికులు చాలాచోట్ల అక్రమ సస్పెన్షన్ లకు గురవుతున్నారు. ఎక్కువ బస్సులు ఉపయోగించినట్లయితే శ్రీ శక్తి పథకానికి ఉపయోగ ఉంటుందన్నారు. అక్రమ సప్పెన్షన్లను నిలుపుదల చేసి 1/2019 సర్క్యూలర్ ప్రమాణాలను అమలు చేయాలన్నారు. ఆర్‌టిసి సిబ్బందిపై దాడులు అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌ఆర్‌టిసి స్టాఫ్ అండ్ వర్కర్ ఫెడరేషన్ డిపో నాయకులు ఎ.సత్యనారాయణ, సురేష్, నాగేశ్వరరావు,ప్రసాద్, దుర్గారావు, సుబ్బారావు, భాస్కరరావు, సాంసన్, బసవరాజు,రత్నరాజు సిఐటియు నాయకులు వై.కిషోర్, కె.ఆశీర్వాదం,డి.అగస్టిన్ తదితరులు పాల్గొన్నారు.



నిత్యావసరాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కొండయ్య

నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి- చీరాల

తుపాను ప్రభావ ప్రాంత బాధితులకు ఎమ్మెల్యే కొండయ్య శుక్రవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.అసిస్ట్ సంస్థ ఆధ్వర్యంలో మండల పరిధిలోని తోటవారిపాలెం పంచాయతీ పరిధిలోని చంద్రమౌళి కాలనీ, భావనాఋషి పేట ప్రాంతాల్లో నిత్యావ సరుకులు అందజేశారు. మొత్తం 250 కుటుంబాలకు 10 కిలోల బియ్యం, 1 కిలో కందిపప్పు, లీటర్ ఆయిల్, న కిరాణా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్ట్ సిబ్బంది, ఎఎంసి చైర్మన్ కౌతరపు జనార్ధన్, చీరాల మండల అధ్యక్షుడు గంజి పురుషోత్తం, తోటవారిపాలెం గ్రామ అధ్యక్షుడు నాగరాజు, బూదాటి నాగేశ్వరరావు, పూస హరిబాబు, గూడూరు శివరాం ప్రసాద్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కల్లగుంటలో 'డెంగీ' కలకలం

గ్రామంలో అధికారుల పర్యటన

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు



కల్లగుంటలో పర్యటిస్తున్న అధికారులు

మండల పరిధిలోని కల్లగుంట గ్రామంలో విషజ్వరాలు, డెంగీ జర్వం ఉన్నటుఌ కలకలం రేగింది. దీంతో జిల్లాకలెక్టరు రాజాబాబు ఆదేశాల మేరకు జిల్లాపరిషత్ సిఇఒ బి.చిరంజీవి ,డిపిఒ ఎం వెంకటేశ్వరరావు ,డిఎంహెచ్ఒ టి వెంకటేశ్వర్లు బందం కల్లగుంట గ్రామంలో శుక్రవారం పర్యటించింది. వీధులను పరిశీలించి సంబంధిత అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై ఆదేశాలు జారీచేశారు. సూపర్ శానిటేషన్ ,సూపర్ క్లోరినేషన్ కార్యక్రమాలను తక్షణమే చేపట్టాలని సూచించారు. తమ కాలనీలో సైడ్ కాలువలు లేక నీరుపోయే మార్గం లేక నీరు నిల్వఉండి దోమలకు నిలయంగా మారిందని కాలనీవాసులు అధికారులు దృష్టికి తెచ్చారు. స్పందించిన అధికారులు కాలువల నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను ఆదేశించారు. ప్రతి ఇంటికి వెళ్ళి ఆరోగ్యపరిస్థితులను ప్రతి రోజు తనిఖీ చేసి జ్వరాలు వ్యాపించకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్యసిబ్బందికి సూచించారు. గ్రామానికి చెందిన పాలపర్తి సతీష్‌కు డెంగీ జ్వరమని అనుమానం రావడంతో వైద్యసిబ్బంది సతీష్‌ను పరీక్షించి డెంగీ జ్వరం కాదని సాధారణ జ్వరమని తెలిపారు. ప్రస్తుతం గ్రామంలో ఎలాంటి జ్వరాలు లేవని తెలిపారు. ప్రజలకు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. అనంతరం అంగన్ వాడీ సెంటరును పరిశీలించారు చిన్నారులకు ఆరోగ్యం మరింత మెరుగుపడే విధంగా పోషకాహారంపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ తేళ్ళ రవికుమార్, డిప్యూటీ ఎంపిడిఒ సునీల్, సచివాలయ సిబ్బంది, వైద్యసిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

అర్జీలు పరిష్కరించాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-అమృతలూరు

స్థానిక మండల పరిషత్ కార్యాలంలో వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో మీకోసం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందబాబు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడానికి సంబంధిత శాఖల అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి అవసరమైన దిశానిర్దేశాలు చేశారు . ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వేగంగా, పారదర్శకంగా పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యాడ్ చైర్మన్ గొట్టిపాటి పూర్ణ కుమారి, ఎంపీడీవో మారుతి శేషమాంబ, తహశీల్దారు నెహ్రూ బాబు, ఇఒపిఆర్‌డి జొన్నలగడ్డ వినయ్ కుమార్, గ్రామ సర్పంచి దేవరకొండ రాము, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న డాక్టర్ షంషీర్ అలీబేగ్

విద్యార్థులు ఇష్టంగా చదవాలి

ప్రజాశక్తి-మార్కాపురం

ఉన్నత చదువులతో పేదరికం మాయమవుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న అత్యధిక మంది పేద విద్యార్థులు ఇష్టంగా చదవాలని 'ఏ1 గ్లోబల్ ఇంజినీరింగ్ కళాశాల' ఛైర్మన్ డాక్టర్ మీర్జా షంషీర్అలీబేగ్ సూచించారు. చదువులో రాణించిన వారిలో అత్యధిక మంది ఉన్నత స్థానంలో నిలిచారని తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల పూర్వ విద్యార్థి, ఏ1 గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల ఛైర్మన్ షంషీర్ అలీబేగ్ ముఖ్య అతిథిగా మాట్లాడారు. మరో ముఖ్య అతిథి, మార్కాపురం ఉప విద్యాశాఖాధికారి మామిళ్లపల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ చదువుతో మాత్రమే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. పలు రకాల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.

చెరువుల మరమ్మతుల కోసం
ప్రభుత్వానికి ప్రతిపాదనలు

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్



డీఈఈ రామారావు

గిద్దలూరు సబ్ డివిజన్ పరిధిలో గత నెలలో సంభవించిన మొంథా తుపాను దాడికి నష్టపోయిన దెబ్బతిన్న చెరువుల మరమ్మతులు, తాత్కాలిక నిర్మాణాల కోసం ప్రభుత్వానికి తగు నివేదికలు ప్రతిపాదనలు పంపినట్లు నీటిపారుదల శాఖ గిద్దలూరు సబ్ డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సిహెచ్ రామారావు తెలిపారు. గిద్దలూరు సబ్ డివిజన్‌లో గిద్దలూరు మండలం ఎల్లుపల్లె గ్రామం వద్దగల ఎదుల్లపాడు చెరువు తూము వద్ద గండిపడి కట్ట దెబ్బతినగా ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఆదేశాల మేరకు అక్కడ ఇసుక బస్తాలు పేర్చి తాత్కాలిక నిర్మాణం చేపట్టబడిందని, అక్కడ గండి పూడ్చి కట్ట బలోపేతం మరమ్మతు కోసం రూ.5 లక్షలు, రాచర్ల మండలం సోమిదేవిపల్లె గ్రామం వద్ద గల దళబందు చెరువు కట్ట తెగిపోయింది. కట్ట నిర్మాణం మరమ్మతులు నిమిత్తం రూ.5 లక్షలు, అన్నంపల్లి చెరువు కట్ట నిర్మాణం కోసం రూ.5 లక్షలు, కొమరోలు మండలం తాటిచర్ల గ్రామం వద్ద తాటిచర్ల చెరువు కట్ట, అలుగు నిర్మాణం కోసం రూ.5 లక్షలు, గిద్దలూరు పట్టణంలో గల నీటిపారుదల శాఖ సబ్ డివిజన్ కార్యాలయ మరమ్మతుల నిమిత్తం రూ.5 లక్షలు అవసరమని ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు డిఈఈ తెలిపారు.

కార్యాలయంలో రికార్డుల పరిశీలన

ప్రజాశక్తి-పెద్దారవీడు



తహశీల్దారు కార్యాలయం

పెద్దారవీడు లోని తహశీల్దారు కార్యాలయంలో ఇటీవల అక్రమాలు జరుగుతున్నాయని, అన ర్హులకు భూ హక్కులు కల్పిస్తున్నారని మండలంలోని తోకపల్లి గ్రామానికి చెందిన పలువురు ఆందోళన చేపట్టారు. ఒంగోలులోని జిల్లా కలెక్టరేట్ వద్ద కూడా ఆందోళన చేపట్టారు. ఉన్నతాధికారులు ఈ మేరకు స్పందించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో పాటు కెఆర్‌సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కళావతి పెద్దారవీడు తహశీల్దారు కార్యాలయంలో రికార్డులను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దారు బి.దిలీప్‌కుమార్‌ను పలు రకాల ప్రశ్నలు సంధించినట్లు తెలిసింది. తోకపల్లిలో జరిగిన భూ అక్రమాలు రుజువైతే చర్యలు తప్పవని హెచ్చరించినట్లు సమాచారం.

'నాదెళ్ల'కు ప్రముఖుల నివాళి

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రముఖ వ్యాపారవేత్త, ఎన్ఎస్ విద్యా సంస్థల అధినేత, ఎన్ఎస్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాదెళ్ల సుబ్రమణ్యం మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన భౌతిక కాయాన్ని శుక్రవారం తెల్లవారుజామున హైదరాబాదు నుంచి మార్కాపురం తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు నాదెళ్ల సుబ్రమణ్యం భౌతికయం వద్ద పూలమాలలతో నివాళి అర్పించారు.



ఎన్ఎస్ భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే జంకె నివాళి



నాదెళ్ల తనయుడు చంద్రమౌళికి ధైర్యం చెబుతున్న మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మాజీ ఎమ్మెల్యేలు అన్నా వెంకటరాంబాబు, జంకె వెంకటరెడ్డి, కెపి కొండారెడ్డి, కుందురు నాగార్జునరెడ్డిలతో పాటు పలువురు అధికారులు, విద్యా సంస్థల అధినేతలు, పట్టణంలోని ప్రముఖులు పెద్దఎత్తున నివాళులు అర్పించారు. ఎన్ఎస్ మరణం ఈ ప్రాంత అభివృద్ధికి తీరని లోటని పేర్కొన్నారు. నాదెళ్ల తనయుడు చంద్రమౌళికి ధైర్యం చెప్పారు. శనివారం ఉదయం అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్: ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి



మాట్లాడుతున్న కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి

కనిగిరి నియోజకవర్గంలో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే లక్ష్యంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహ రెడ్డి శుక్రవారం కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్లో ప్రజా దర్బార్‌ను నిర్వహించారు. ప్రజలు హాజరై తమ సమస్యలకు సంబంధించిన వినతులను ఎమ్మెల్యేకు నేరుగా అందజేశారు. ప్రజల నుంచి మొత్తం 153 అర్జీలు స్వీకరించబడ్డాయి. వాటిలో పెన్షన్‌కు సంబంధించినవి, ఇళ్ల స్థలాలకు సంబంధించినవి, రెవెన్యూ, ఇతర సమస్యలకు సంబంధించినవి వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కారానికి అందరూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. కనిగిరి ప్రజలకు చేరువలో సేవలు అందించేందుకు ప్రజా దర్బార్‌ను తరచుగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డివిజన్ డెవలప్మెంట్ అధికారి కే శ్రీనివాసరెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, టిడిపి కనిగిరి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, మండల అధ్యక్షులు కొండ కృష్ణారెడ్డి, పట్టణ యూత్ అధ్యక్షులు అచ్చాల రవి, టిడిపి నాయకులు బాలు ఓబుల్ రెడ్డి, గంగవరపు నాగిరెడ్డి, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, బుల్ల బాల బాబు, మితకుల శ్రీనివాసులు, ఐవి నారాయణ, వివిఆర్ మనోహర్రావు, అహ్మద్, తమ్మినేని వెంకటరెడ్డి, బి రామసుబ్బారెడ్డి, కే శ్రీనివాసులు, కొంగలేటి సూర్యనారాయణరెడ్డి, గంజిగుంట శ్రీనివాసులు, అన్నిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గంలోని ఆరు మండలాల తహశీల్దార్లు, ఎంపిడిఓలు, మునిసిపల్ కమిషనర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

చిన్నదోర్నాలలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలం చిన్నదోర్నాల గ్రామంలోని పాఠశాల ఆవరణలో కందుల ఓబులరెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈరోజు శిబిరంలో దాదాపు 300 మంది రోగులను పరిశీలించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్యంగా రోగులకు ఉచిత షుగర్, ఈసీజీ, బిపి పరీక్షలు నిర్వహించారు. ఈ క్యాంపులో ఎముకలు, కీళ్ల శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కిరణ్ కుమార్‌రెడ్డి, గర్భిణీస్త్రీల నిపుణులు డాక్టర్ తనూజ, ఎమర్జెన్సీ వైద్య నిపుణులు, జనరల్ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ శ్రవణ్, దంత వైద్య నిపుణులు డాక్టర్ భవాని, కందుల ఓబులరెడ్డి హాస్పిటల్ స్టాఫ్ పాల్గొని సుమారు 300 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. సర్పంచి గుండారెడ్డి పోలమ్మ, గుండారెడ్డి వెంగలరెడ్డి, జంకె సుబ్బారెడ్డి, ఆర్ఎంపి బాలరాజు, బట్టు రమణారెడ్డి తదితరులు



వైద్యశిబిరంలో పాల్గొన్న రోగులు

పాల్గొన్నారు. మెడికల్ క్యాంపులో చుట్టుపక్కల గ్రామాలైన కాటకానిపల్లి, చింతల అగ్రహారం, రామచంద్రకోట, హసనబాద్, చిన్నగుడిపాడు, జమ్మిదోర్నాల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు. ఆపరేషన్లు అవసరమైన వారికి ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని డాక్టర్ కందుల గౌతమ్ నాగిరెడ్డి తెలిపారు.

డాగ్ స్క్వాడ్ బృందాలతో ముమ్మర తనిఖీలు

ప్రజాశక్తి-మార్కాపురం

శాంతి భద్రతలే లక్ష్యంగా రాక్షీ, చీత పోలీస్ డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. మార్కాపురం సిఐ పి సుబ్బారావు నేతృత్వంలో పట్టణ ఎస్ఐ ఎం సైదుబాబు, మార్కాపురం రూరల్ ఎస్ఐ పి అంకమరావు, ఇతర పోలీసు బృందాలు సంయుక్తంగా మార్కాపురం పట్టణానికి శుక్రవారం జల్లెడ పట్టారు. ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, కంభం బస్టాండ్ సెంటర్, దోర్నాల బస్టాండ్ సెంటర్‌తో పాటు చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంతం, పూల సుబ్బయ్య కాలనీ పరిసర ప్రాంతాలలో నార్కోటిక్, నేరస్తులను, మందు గుండు సామగ్రిని గుర్తించేందుకు రాక్షీ, చీత డాగ్‌లతో ప్రత్యేకంగా తనిఖీలను చేపట్టారు. బస్టాండ్ ప్రదేశంలో ప్రయాణికుల బ్యాగులను తనిఖీ చేయడంతో పాటు అనుమానిత ప్రయాణికుల బ్యాగ్‌లను ఓపెన్ చేయించి తనిఖీలు చేశారు. ఆర్‌టిసి బస్టాండులో కార్గో పార్శిళ్ల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డిపో మేనేజర్ ఎన్ఎస్ నరసింహులుకు సిఐ సుబ్బారావు సూచనలు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో డాగ్ హ్యాండ్లర్లు వెంకటేశ్వర్లు, విద్యా సాగర్లు పాల్గొన్నారు.

చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్ కుమార్ కార్యాలయంలో సంతనూతలపాడు నియోజకవర్గం పరిధిలోని 18 మంది బాధితులకు రూ.7,22,450 విలువచేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శాసనసభ్యులు విజయ్ కుమార్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కెవి శ్రీలత, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే గోపికృష్ణ, టిడిపి నాయకులు మద్దిరాల సుబ్బారావు, మార్పూడి అంజయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నారుమడుల పరిశీలన

ప్రజాశక్తి-పొదిలి

ఇటీవలి మొంథా తుపాను కారణంగా దెబ్బతిన్న పొగాకు నారుమడులను పొగాకు బోర్డు రీజినల్ కార్యాలయ ప్రధాన పర్యవేక్షకులు ఎం సత్య శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మాదాలవారిపాలెం, బట్టువారిపల్లి, ముగిచింతల గ్రామాల్లో పర్యటించారు. స్థానిక వేలం నిర్వహణ అధికారి జి గిరిరాజ్ కుమార్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో దక్షిణ ప్రాంత తేలిక నేలల రీజనల్ ఆఫీస్ సూపరింటెండెంట్ బృందం ఇటీవల కురిసిన మొంథా తుపాను వర్షాల కారణంగా దెబ్బతినిన పొగాకు నారుమడులను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం నారుమడులలో మాను మచ్చ, బొబ్బ తెగులు ఉన్న కారణంగా రైతులు తగు మోతాదులో సిఫారసు చేసిన పురుగు మందులను మాత్రమే వాడాలని తెలిపారు. పలు గ్రామాలలో పొగాకు నారుమలలో లభ్యత కొరత, మార్కెట్ ధరల గురించి విచారించారు. పొగాకు నారుమడులు, పొగాకు తోటలలో మురుగునీటి వసతిని మెరుగుపరచుకొని నీరు నిలవకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్షేత్ర సహయకులు మోతీలాల్, సిబ్బంది, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌కు 20 అర్జీలు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ఒంగోలులోని సంతనూతలపాడు శాసనసభ్యులు బిఎన్ విజయ్‌కుమార్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజా దర్బార్‌కు నియోజకవర్గం పరిధిలోని వివిధ గ్రామాల ప్రజల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 20 అర్జీలు దాఖలు అయ్యాయి. ప్రజలు తమ సమస్యల గురించి ఎమ్మెల్యే విజయ్ కుమార్‌కు వివరించారు. ఆయా అర్జీలను సంబంధిత అధికారులకు పంపించి వాటిని పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే విజయ్‌కుమార్ అర్జీదారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో బాలల దినోత్సవం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎస్ తిరుమలాదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు వివిధ కార్యక్రమాలు, పోటీలు నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు కాలిగ్రఫీ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ గురమ్మ, సక్కుబాయి, పి మేరీ సుజాత, పి పద్మాబాయి, జ్యోతి, లారెన్స్, పావని, నాగమణి, స్వాతి, మస్తాన్‌బీ, అనిత తదితరులు పాల్గొన్నారు.

16న కనిగిరిలో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి-కనిగిరి

జననీ చారిటబుల్ ట్రస్ట్, మాన్ పవర్ మేనేజ్మెంట్ సర్వీస్ సహకారంతో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 16న కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. హీరో కంపెనీ ఈ జాబ్ మేళాలో పాల్గొంటుందని తెలిపారు. 10, ఇంటర్, డిగ్రీ, బిటెక్ తదితర అర్హతలు కలిగిన నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలను వినియోగించుకోవాలని సూచించారు. ఇంటర్వ్యూలో ఎంపికైన వెంటనే అపాయింట్మెంట్ జాయినింగ్ ఉంటుందని తెలిపారు. వేతనం రూ.20 వేలు ఉంటుందని తెలిపారు. నెల్లూరు శ్రీ సిటీలో ఉద్యోగం చేయవలసి ఉంటుందని అన్నారు. పూర్తి వివరాలకు 8555046068, 7660057161, 08402272727 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఘనంగా బాలల దినోత్సవం



సైకిళ్లు అందజేస్తున్న బ్యాంకు అధికారులు

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-కొత్తపట్నం : బాలల బంగారు భవిష్యత్తుకు అందరమూ కలిసికట్టుగా కృషి చేద్దామని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒంగోలు రీజినల్ మేనేజర్ వెల్లంకి శ్రీనివాసరావు తెలిపారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈత ముక్కల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 20 మంది విద్యార్థినులకు ఎస్‌బిఐ ఆధ్వర్యంలో సైకిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెంచు పున్నయ్య ఎస్‌బిఐ రీజినల్ ఆఫీస్ హెచ్‌ఆర్ మేనేజర్ నళినీకాంత్, రీజనల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్లు కె.రవికుమార్, వేదం రాజేష్ బాబు, ఎస్‌బిఐ విశ్రాంత ఆఫీసర్ కె.జానకిరామయ్య, ఈతముక్కల జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు సిహెచ్ చెంచు పున్నయ్య, ఎంఇఒ-1 తులసి కుమారి పాల్గొన్నారు.

72వ సహకార ఉత్సవాలు

ప్రజాశక్తి-చెరుకుపల్లి : 72వ సహకార ఉత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కావూరు ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో చైర్పర్సన్ మండవ తాతాజీ సహకార జెండాను ఆవిష్కరించి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఏర్పాటు చేసిన సహకార సంఘం ద్వారా రైతాంగానికి ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు పిట్టు శ్రీనివాస రెడ్డి, నరసింహారావు, సిఇఒ శ్రీరామయ్య, విఆర్ఒ శివకుమార్, పిఎస్ సుబ్బారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

వాహన చోదకులకు అవగాహన

ప్రజాశక్తి-బాపట్ల : హెల్మెట్ ధరించకుండా ప్రయాణాలు చేసి ప్రమాదాల బారిన పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. బాపట్ల సూర్యలంక రహదారిలో పోలీసులతో కలిసి హెల్మెట్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి వాహన చోదకులకు అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి సురక్షితమైన ప్రయాణాన్ని కొనసాగించి క్షేమంగా గమ్యం చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి రామాంజనేయులు, సిఐలు రాంబాబు, హరికష్ణ, శ్రీనివాసరావు ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఉన్నారు.



కొవ్వొత్తుల సామగ్రి గోడౌన్‌లో చెలరేగుతున్న మంటలు

కొవ్వొత్తుల సామగ్రి దగ్ధం

ప్రజాశక్తి- చీరాల : చీరాల పట్టణంలోని పువ్వాడవారి వీధిలో శుక్రవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికుల కథనం ప్రకారం... మూడు అంతస్తుల భవనం ప్రాంగణంలో జరిగిన ప్రమాదంలో మొదటి అంతస్తులో కొవ్వొత్తుల తయారీ పరిశ్రమకు సంబంధించిన ముడిసరుకు, చెత్తకు ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నాయి. క్షణాల్లో మంటలు భగ్గుమన్నాయి.దింతో ఆ ప్రాంగణంలో నిలిపివుంచిన మూడు ద్విచక్ర వాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. అగ్ని ప్రమాదం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారణంగా జరిగిందా? లేక మరేదైనా కారకమా? అన్న దానిపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

మండల పరిధిలోని పలు గ్రామాల్లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఆయా కార్యక్రమాల్లో ఉప్పుగుండూరు సరస్వతీ హైస్కూల్ కరస్పాండెంట్ నాగభూషణం, ఆర్‌వివి హైస్కూల్ డైరెక్టర్లు గుమ్మడి నరేష్ ,కిషోర్, ఉప్పుగుండూరు శాఖా గ్రంథాలయం గ్రంథపాలకురాలు ధనమ్మ , నాగులుప్పలపాడు గ్రంథపాలకుడు శ్రీనివాసులు ,హైస్కూల్ హెచ్‌ఎం కుమారి పాల్గొన్నారు.

రేపల్లె స్థానిక మోంట్ఫార్ట్ హైస్కూల్లో బాలల దినోత్సవం నిర్వహించారు. తొలుత నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బ్రదర్ కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ ప్రదీప్ రెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంకొల్లు : ఇంకొల్లు గంగవరంలోని డాక్టర్ డివిఆర్ సైనిక్ స్కూల్ బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అంజిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంగులూరు : మాజీ ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు అధ్యక్షుడు డాక్టర్ బత్తుల వీరనారాయణ, కార్యదర్శి రాయిని రామారావు ,సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు, ఎన్‌ఆర్‌ఐ డాక్టర్ చిలుకూరి నాగేశ్వరావు, రోటరీ యన్స్ చిలుకూరి వీరరాఘవయ్య, ఇమ్మడిశెట్టి సుబ్బారావు, షేక్ కాలేషావలి, కరణం హనుమంతరావు, గుర్రం ఆంజనేయులు, ఆర్‌వి.సుబ్బారావు ,పోతిన ప్రసాద్, సిపిఎం నాయకులడు రాయని వినోద్ బాబు, డాక్టర్ బి.రమేష్, పంగులూరు సొసైటీ అధ్యక్షుడు చిలుకూరి కోటయ్య పాల్గొన్నారు.

యద్దనపూడి : ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలలో బాలాల దినోత్సవం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అంగన్‌వాడీ కార్యకర్త భూలక్ష్మి, విశ్రాంత గణిత ఉపాధ్యాయుడు ప్రసాద్, .ప్రధానోపాధ్యాయుడు రాఘవరెడ్డి, ఉపాధ్యాయులు రామ్మోహన్ రావు,శ్రీనివాసరావు,కష్ణారెడ్డి,జి. శ్రీను, రజిని, యోహాను, వెంకటనారాయణ,శ్రీను, తులసి, మార్కు, వెంకటేశ్వర్లు, యనమదల యుపి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గుంటుపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు



భట్టిప్రోలులో నివాళులర్పిస్తున్న ఎంఇఒ, ఉపాధ్యాయులు

చీమకుర్తి : బాలల దినోత్సవం సందర్భంగా గాంధీనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యువ నాయకుడు గూండా శ్రీనివాసరావు విద్యాసామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమ్మి నరసింహారావు, ఎంఇఒలు నరసింహారావు, శివాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చాట్ల శ్రీనివాసరావు, ఎస్‌ఎంసి చైర్మన్ దొంతు నీలిమ ,వైస్ చైర్మన్‌కరుణ, ఉపాధ్యాయులు వీరారెడ్డి, శంకర్, కళ్యాణ్ రెడ్డి, ,వెంకటరావు పాల్గొన్నారు.

శింగరాయకొండ : మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చిల్డ్రన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. శింగరాయకొండ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీరాంనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సునంద గ్రేస్, ఎం. ప్రభాకర్‌రెడ్డి, దినకుమారి కొండయ్య పాల్గొన్నారు.

అద్దంకి : నెహ్రూ జయంతి పురస్కరించుకొని బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల్ లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో బీసీ బాలికలు హాస్టల్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ మార్తా శ్రీను, షేక్ మహ్మద్ రఫీ, ఎం.ప్రకాష్, వార్డెన్ పద్మావతి పాల్గొన్నారు.

కారంచేడు : స్థానిక మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సరోజిని, ఉపాధ్యాయులు చాగంటి పద్మావతి, పావులూరు శ్రీనివాసరావు విద్యార్థులు పాల్గొన్నారు.

కొండపి : మండల పరిధిలోని ఉప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వి. సుసన్న కుమార్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ రాఘవేంద్ర శర్మ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

భటప్రోలు : స్థానిక టిఎం రావు ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం మరియు నెహ్రూ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్‌ఎంసి చైర్‌పర్సన్ సుగుణ కుమారి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చందలూరి రామ కోటేశ్వరరావు, ఎంఇఒ నీలం దేవరాజ్, ఉమామ హేశ్వరరావు, మురళీధరరావు, శ్రీనివాసరావు ,సుబ్బారావు, లక్ష్మీపార్వతి, లక్ష్మీ ప్రసన్న సుబ్బారావు ,దీప్తి, పల్లవి, బాలు పాల్గొన్నారు.

బల్లికురవ : మండల పరిధిలోని పలు పాఠశాలలో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బల్లికురవ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు టిడిపి మండల అధ్యక్షుడు దూళ్లిపాళ్ళ హనుమంతరావు మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమంతరావు, పిఇటి లింగరావు, అసిస్టెంట్ అచ్యుత్ మోహన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాపట్ల : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించేందుకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆజాద్ మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబశివరావు తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా దాత మాచిరాజు దుర్గ సహకారంతోవిద్యార్థులకు రాత పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎవిఎ హైస్కూల్ హెచ్‌ఎం ఎడ్ల సత్యవతి, ఉపాధ్యాయులు ప్రసాద్ , షేక్ హుస్సేన్, బి. శివరామకష్ణ, బి. కోటేశ్వరరావు, విజయ్ చంద్ర, మల్లేష్, రమణ పాల్గొన్నారు.

పర్చూరు : బాలల దినోత్సవం సందర్భాన్ని పురస్కరించు కొని పర్చూరు నెహ్రూ కాలనీలోని ఎంపీపీ స్కూల్ విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది అశోక్, ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-బాపట్ల

గ్రంథాలయాల పూర్వ వైభవానికి కృషి చేయాలని తహశీల్దారు షేక్ సలీమా తెలిపారు. బాపట్ల శాఖ గ్రంథాలయంలో 58వ గ్రంథాలయాల వారోత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో సైతం గ్రంథాలయాలు ప్రధాన భూమిక నిర్వహించాయన్నారు. తొలుతలాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఏ శివాజీ గణేషన్, ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శిసాయిబాబు, గ్రంథాలయ అభివద్ధి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చాపల సుబ్రహ్మణ్యం, శేషాద్రి నాయుడు, బాబూరావు, వెంకటేశ్వర రెడ్డి, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బాపట్లలో మాట్లాడుతున్న తహశీల్దారు సలీమా

టంగుటూరు : గ్రంథాలయాలు విజ్ఞాన బండాగారాలు అని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని టిడిపి మండల అధ్యక్షుడు చదలవాడ చంద్రశేఖర్ తెలిపారు. టంగుటూరు శాఖా గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యార్దులకు చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మాజీ సర్పంచి బెల్లం జయంతి బాబు, టిడిపి మండల మాజీ అధ్యక్షుడు కామని విజయకుమార్, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వైద్యుడు డాక్టర్ ఎస్‌కె.షరీఫ్, గ్రంథపాలకుడు గుమ్మడి వర్ధనరాజు, గవర్నమెంట్ జూనియర్ కళాశాల, శాతవాహన, శ్రీచైతన్య , గవర్నమెంట్ హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మాటూరు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఎంఇఒ నీలం దేవరాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారోత్సవాల పై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖ అధికారి కలపాల సుభాష్ చంద్రబోస్, స్థలదాత మాటూరు నాగ మురళీకష్ణ, విశ్రాంత ఉపాధ్యాయుడు బొలిశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొల్లూరు: కొల్లూరు శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రామ ఉపసర్పంచ్ గోపాల కష్ణమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి వై. రాంబాబు, విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు. మండల పరిధిలోని అనంతవరం శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలల దినోత్సవం, నెహ్రూ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ విజయ గ్రంథాలయ అధికారి కనకదుర్గ, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో అంగన్‌వాడీ కార్యకర్త మృతి

ప్రజాశక్తి- వేమూరు



మంగమ్మ(ఫైల్)

వేమూరు మండలం వరహాపురం గ్రామానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్త ప్రజ్ఞం మంగమ్మ (40) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈమె గత కొన్ని రోజులుగా పసికర్ల వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందు తున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతిచెందారు. మంగమ్మ మృతి పట్ల అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సంతాప వ్యక్తం తెలిపారు. అమృతలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని సెక్టార్ సూపర్ వైజర్లు మంగమ్మ మతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి -బాపట్ల : ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులను మరింతగా ప్రోత్సహించి వారి మెదడుకు పదును పెట్టేందుకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ దొప్పలపూడి మల్లికార్జున రావు విజ్ఞాన కేంద్రం కన్వీనర్ కె. నాగేశ్వరరావు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రభుత్వ వసతి గహాల్లో విద్యార్థులకు వ్యాసరచన , చిత్రలేఖనం పోటీలను డాక్టర్ దొప్పలపూడి మల్లికార్జున రావు విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించినట్లు నాగేశ్వరరావు తెలిపారు. విజేతలకు ఈనెల 16న పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రం బాధ్యులు టి .కష్ణమోహన్, పి. కొండయ్య, టి. సుభాషిణీ, రవికిరణ్ ,స్పందన పాల్గొన్నారు.

డయాబెటిస్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పంగులూరు

శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గటం వల్ల రక్తంలో చక్కెర స్థాయి పెరిగి డయాబెటిస్ అనే వ్యాధి వస్తుందని, దీని పట్ల అప్రమత్తంగా ఉండాలని పంగులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కె. శివ చెన్నయ్య అన్నారు. వరల్డ్ డయాబెటిస్ డే సందర్భంగా పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డయాబెటిస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివ చెన్నయ్య మాట్లాడుతూ డయాబెటిస్ అంటే ఏమిటి, అది ఎందుకు వస్తుంది అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమేపల్లి శ్రీనివాసరావు, హెల్త్ ఎడ్యుకేటర్ అనురాధ, హెల్త్ డిజిటల్ భానుమతి, ఉపాధ్యాయులు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

అద్దంకి : మండల పరిధిలోని చక్రాయపాలెంలో పాఠశాలలో మోదేపల్లి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ జగదీష్,


మాట్లాడుతున్న డాక్టర్ కె. శివచెన్నయ్య

శ్రీ హర్ష ఆధ్వర్యంలో డయాబెటిస్ దినోత్సవాన్ని బధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డయాబెటిస్ రావడానికి గల కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. మనిషి ఆరోగ్యం గా ఉండాలంటే శారీరక వ్యాయామం తప్పనిసరి అని తెలిపారు. సంతులిత పోషకాహారం తీసుకోవాలని తెలియజేశారు. శారీరక పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు మరియు ఎంఇఒ -2 కెవి.శ్రీనివాసరావు, సిహెచ్ఒ పద్మ, ఎఎన్ఎం శివ పార్వతిచ ఉపాధ్యాయులు, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

పర్చూరు : ప్రపంచ మధుమేహ దినోత్సవం మరియు జాతీయ సీల్డ్రెల్ల్ డే సందర్భంగా ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందుగా విద్యార్థినీ విద్యార్థులకు చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. మధుమేహ వ్యాధికి గల కారణాలు, దాని రకాలు, లక్షణాలు మరియు నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శతి, రత్నమాల, ఆశా వర్కర్లు, స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేను సనానిస్తున్న టిడిపి నాయకులు

ఎమ్మెల్యేకు సన్మానం

ప్రజాశక్తి మద్దిపాడు

మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన పలువురు నాయకులు ఎమ్మెల్యే బిఎన్. విజయ్‌కుమార్‌ను శుక్రవారం కలిశారు. ఒంగోలులో మంగమూరు రోడ్డు మర్రిచెట్టు వద్ద ఉన్న ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గ్రామంలోని పలు విషయాలపై చర్చించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఎమ్మెల్యేని కలిసిన వారిలో వెల్లంపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు, ఎఎంసి డైరెక్టర్ ముచ్చు సుబ్బారావు, మండల సెక్రటరీ మందపల్లి శ్రీనివాసరావు, గడ్డం రవి, బత్తుల వాసు ఉన్నారు.

ఆలయానికి రూ.1,01,116 విరాళం

ప్రజాశక్తి -అద్దంకి

అద్దంకి మండలం సింగరకొండలోని శ్రీ ప్రసన్నాంజనేయం స్వామి దేవస్థానం వద్ద రాతి ముఖ మండపం నిర్మాణానికి మానికొండ నాగరాజు, శారద దంపతులు 1,01,116 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగరకొండ దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు చుండూరిమురళి సుధాకరరావు, అసిస్టెంట్ కమిషనర్ మదమంచి తిమ్మనాయుడు, సభ్యులు పద్మ, మానికొండనాగేశ్వరరావు,ఆదిలక్ష్మి దంపతులు తదితరులు పాల్గొన్నారు.


పతకాలు సాధించిన విద్యార్థులతో స్కూల్ డైరెక్టర్

విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కొండపి

ఇటీవల 9, 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన మండల స్థాయి చెకుముకి పోటీలలో కొండపి మండల విద్యార్థులు మొదటి, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నట్లు శాంతినికేతన్ హైస్కూల్ డైరెక్టర్ మలసాని హరనాథ్ తెలిపారు. చెకుముఖి పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు శుక్రవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శన

ప్రజాశక్తి -మద్దిపాడు

కాయకల్ప కార్యక్రమంలో భాగంగా మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ డిపిఒ సుబ్బలక్ష్మి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అమలు చేస్తున్న కాయకల్ప కార్యక్రమాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని విభాగాలు ప్రభుత్వం నిర్ణయించిన నిబంధనలు ప్రకారం సజావుగా పనిచేస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో 104 జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అన్వేష్, డాక్టర్ జగదీష్ బాబు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పి.లలితమ్మ, సీనియర్ అసిస్టెంట్ శాంతకుమారి, హెల్త్ సూపర్వైజర్ కె. బాలకోటయ్య, నాగరాజు, సీతమ్మ, ఫార్మసిస్ట్ శాంతిశ్రీ,


వైద్యశాలలో పరిశీలిస్తున్న సుబ్బలక్ష్మి

స్టాఫ్ నర్స్ అరుణ, సుజీరాణి, ల్యాబ్ టెక్నీషియన్స్ కృష్ణవేణి, హైమావతి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాసరావు,దర్శా , మద్దిపాడు హెల్త్ సెక్రటరీ రాజేశ్వరి,డి. బాజీ ఎఫ్ఎన్ఒ, కృష్ణ కుమారి, దయమ్మ,పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి

ప్రజాశక్తి - నగరం

అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతం చేయాలని, అంగన్‌వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలల్లో విలీనం చేసే ప్రక్రియను నిలుపుదల చేయాలని కోరుతూ సచివాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. మండల పరిధిలోని పూడివాడ, సజ్జవారిపాలెం,పెద్దవరం సచివాలయాలలో వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రేపల్లె ప్రాజెక్ట్ అధ్యక్షులు కె.రత్నకుమారి, కోశాధికారి ఎన్.కృష్ణకుమారి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో తగినంత మంది ప్రీస్కూల్ పిల్లలు లేరని ప్రభుత్వ పాఠశాలలో విలీనం చేయాలని ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ బలోపేతం చేయాలంటే 3 నుంచి 6


వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీలు

సంవత్సరాల లోపు పిల్లలు అంగన్వాడీ కేంద్రాల్లో నమోదు అయ్యేవిధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాజ్యలక్ష్మి, శ్రీలక్ష్మి, నసిమా, జీవన తదితరులు పాల్గొన్నారు

మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి--సింగరాయకొండ

మత్స్యకారులు సముద్రంలో వేట సమయంలో అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని రామాయపట్నం మెరైన్ సిఐ జి.శివన్నారాయణ తెలిపారు. సింగరాయకొండ మండలం పాకల పోతయ్యగారి పట్టపాలెంలో కమ్యూనిటీ అవేర్నెస్ ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శివన్నారాయణ, మత్స్యశాఖ అధికారి వి.వర్షిణి మాట్లాడుతూ తీర ప్రాంతంలో ఆలివ్‌రిడ్లీ తాబేల ప్రాముఖ్యత వాటి సంరక్షణ గురించి అవగాహన కల్పించారు. సముద్ర జీవులకు మరియు మత్స్యసంపదకు కలిగే నష్టాలపై అవగాహన


మాట్లాడుతున్న మెరైన్ సిఐ శివన్నారాయణ

కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎస్.కె.మస్తాన్ షరీఫ్, ఎఎస్ఐ పి.రవి, విఆర్ఒ పి.సుధాకర్, ఉదయ్ శంకర్, కె.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -కారంచేడు

ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామీణ యోజన పథకం ద్వారా ఎంపిక చేయబడిన మండల పరిధిలోని కొడవలి వారిపాలెం, జరుబుల వారి పాలెం గ్రామపంచాయతీల్లో సిసి కాలువల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎస్‌సి జనాభా 50శాతం కంటే ఎక్కువ ఉన్న పంచాయతీలను ఈ పథకం కింద ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ పథకం కింద ప్రతి పంచాయతీకి రూ.20 లక్షలు మంజూరు ,చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ కార్తీక్ , మండల పార్టీ నాయకుడు కొసరాజు సురేంద్ర, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

16న బాలబాలికల జట్ల ఎంపిక

ప్రజాశక్తి-సింగరాయకొండ

ప్రకాశం జిల్లా టెన్నీకాయిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సింగరాయకొండ ఎఆర్‌సి అండ్ జివిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 16న సబ్ జూనియర్ బాలబాలికల క్రీడా జట్లు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ ప్రెసిడెంట్ కె.శ్రీకాంత్, కార్యదర్శి ఎన్‌టి.ప్రసాదు తెలిపారు. ఈ ఎంపికలకు జిల్లా క్రీడా జట్టు సబ్ జూనియర్ బాల బాలికలు హాజరవుతారని తెలిపారు. పూర్తి వివరాలకు కళాశాల పీడీ కె.శంకరరావు సెల్ నెంబర్ 9848125706 సంప్రదించాలన్నారు.

సచివాలయాల్లో తనిఖీ

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరు- 1,2 సచివాలయాలను ఎంపిడిఒతేళ్ల రవికుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కావడాన్ని గుర్తించారు. విధులు పట్ల అలసత్వాన్ని తీవ్రంగా పరిగణిస్తూ క్రమశిక్షణ చర్యలకు ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. సిబ్బంది సమయానికి బయోమెట్రిక్ అటెండెన్స్ సబ్మిట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఒ రవిబాబు, సచివాలయసిబ్బంది ఉన్నారు.

అక్రమ కట్టడాలు కూల్చివేత

ప్రజాశక్తి- అద్దంకి

అద్దంకి పట్టణంలోని పసుమర్తివారి పాలెంలో అనుమతులు లేకుండా నిర్మించిన కట్టలను టౌన్ ప్లానింగ్ అధికారిని లక్ష్మీ ఆధ్వర్యంలో శుక్రవారం కూల్చివేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా గృహాలు నిర్మించుకున్నట్లయితే తప్పనిసరిగా పురపాలక సంఘ అనుమతులు తీసుకోవాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో తనిఖీ

ప్రజాశక్తి - నగరం

నగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్‌ను ఒంగోలు అసిస్టెంట్ కమిషనర్ అఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి కె. విజయ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ పెండింగ్ ఇన్వెస్టిగేషన్ ,పెండింగ్ ట్రైల్, ఎన్‌బి డబ్ల్యూ మరియు లోక్ ఆదాలత్ కేసులను త్వరిత గతిన పరిష్కరించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగరం ఎక్సైజ్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎం.శ్రీరామ్ ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి-కొండపి

జిల్లాస్థాయి త్రైక్వాండో పోటీలలో తమ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించినట్లు శాంతినికేతన్ హైస్కూల్ డైరెక్టర్ హరనాథ్ తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హరనాథ్ మాట్లాడుతూ పతకాలు సాధించిన విద్యార్థులకు అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి బలోపేతానికి కృషి: దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఒంగోలులో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత టిడిపి కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు వి గ్రహాలకు ఎమ్మెల్యే దామచర్ల పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని సుమారు 1600 మందికిపైగా కమిటీ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అందరూ సిద్ధంగా వుండాలన్నారు. అన్ని తెలియజేసారు. తదుపరి కేక్ కట్ చేసి అందరకీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, ఏఎంసి ఛైర్మన్ రాచగర్ల వెంకట్రావు, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, టిడిపి సీనియర్ నాయకులు యక్కల తులసీరావు, వైవి సుబ్బారావు, టివి శ్రీరామ్మూర్తి, శింగరాజు రాంబాబు, కామేపల్లి శ్రీనివాసరావు, పెద్దిశెట్టి సూర్యప్రకాశ్ రెడ్డి, మైనార్టీ కమిషన్ సభ్యులు షేక్ కఫిల్ బాషా, ఒంగోలు నగర అధ్యక్షులు బండారు మదన్ పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎమ్మెల్యే దామచర్ల

మేథో వికాసానికి

పుస్తక పఠనమే ఉత్తమ మార్గం

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించిన కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

మేథో వికాసానికి పుస్తక పఠనమే ఉత్తమ మార్గమని కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. విద్యార్థులందరూ సెల్‌ఫోన్ వదిలి పుస్తకంతో సహవాసం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకుని ఒంగోలు జిల్లా గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత ఒంగోలు మేయర్ గంగాడ సుజాతతో కలిసి సరస్వతి దేవి విగ్రహానికి, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తకాలు చదవడాన్ని చిన్ననాటి నుంచే ఒక అలవాటుగా మార్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఒంగోలు మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తకాలే ప్రియమైన నేస్తాలని తెలిపారు. పుస్తక పఠన ఆవశ్యకతను, స్వాతంత్ర్య పోరాటంలో గ్రంథాలయోద్యమం పోషించిన పాత్రను భావితరాలకు తెలియజేసేలా ప్రభుత్వం ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మీ ప్రసన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శివారెడ్డి, కమిటీ సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ రాజాబాబు

బాలలు ఉన్నతంగా ఎదిగేలా చూడాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

బాలల సంరక్షణ కేంద్రాలు నడిపే వారంతా దేశ సేవ చేయడానికి అమూల్యమైన అవకాశం దొరికినట్లుగా భావించాలని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బాలల సంరక్షణ కేంద్రాల నిర్వహణ జిల్లాస్థాయి కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. అనంతరం నిర్వాహకులకు ఎఫ్‌ఆర్సి లైసెన్సులు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. పిల్లలంటే దైవాలుగా భావించాలని కలెక్టర్ చెప్పారు. బాలలు ఉన్నతంగా ఎదగడానికి అవకాశాలు కల్పించాలన్నారు. వారి భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత కేంద్రాల నిర్వాహకులపై ఉందన్నారు. జిల్లాలో 23 బాలల సంరక్షణ కేంద్రాలు ఉన్నాయన్నారు. జువెనెల్ జస్టిస్ చట్ట ప్రకారం 20 కేంద్రాలకు ఎఫ్ ఆర్ సి లైసెన్స్ లు మంజూరు చేశామన్నారు. సమావేశంలో ఐసిపిఎస్ డిసిపిఓ పురుషోత్తం, ఆయా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

బాల కార్మిక రహిత జిల్లాగా బాపట్లను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. బడి బయట పిల్లలను క్షేత్రస్థాయిలో గుర్తించాలని కలెక్టర్ చెప్పారు. సమావేశంలో డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, కార్మిక శాఖ ఉప కమిషనర్ వెంకట శివ ప్రసాద్, అదనపు ఎస్పీ పి జగదీష్ నాయక్, అధికారులు పాల్గొన్నారు.



లైసెన్సులు అందజేస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

చర్మ రోగ పరీక్షల విజయవంతానికి కృషి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఈనెల 17 నుంచి చేపట్టే చర్మరోగ పరీక్షల కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశించారు. ఇందుకు సంబంధించిన సమన్వయ కమిటీ సమావేశం శుక్రవారం ప్రకాశం భవనంలో కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జడ్పీ సిఈఓ బి.చిరంజీవి, డిపిఓ ఎం.వెంకటేశ్వరరావు, జిల్లా ఎయిడ్స్, లెప్రసీ నివారణ అధికారి డాక్టర్ బాలాజీ, జిల్లా ఉప విద్యాధికారి చంద్రమౌళీశ్వర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

నెహ్రూ ఆశయ సాధనకు కృషి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

దేశ సమగ్రాభివృద్ధికి పునాదులు వేసిన జవహర్ లాల్ నెహ్రూ ఆశయ సాధనకు కృషి చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా తెలిపారు. స్థానిక డిసిసి కార్యాలయంలో మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ 136 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు పాలపర్తి విజేష్ రాజ్, షేక్ రసూల్, గోరంట్ల కోటేశ్వరరావు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి సహకరించాలి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వచ్చే నెల డిసెంబర్ 13న జరగబోయే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించేలా న్యాయవాదులు సహకరించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి షేక్ ఇబ్రహీం షరీఫ్ తెలిపారు. శుక్రవారం జిల్లా న్యాయస్థానం ఆవరణలోని బార్ అసోసియేషన్ హాలులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్షులు బొడ్డు భాస్కరరావు బార్ అసోసియేషన్ కార్యదర్శి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నివారణపై విస్తృత అవగాహన

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎయిడ్స్ నివారణతోపాటు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, ఇందులో భాగంగా గ్రామీణ స్థాయి వరకు విస్తత అవగాహనకు ఒక వినూత్నమైన వాహనాన్ని కేటాయించినట్లు కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన ఇంటిగ్రేటెడ్ కౌన్సిలింగ్ టెస్టింగ్ సెంటర్ వాహనాన్ని శుక్రవారం ఆయన ప్రకాశం భవనంలో జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ బాలాజీ పాల్గొన్నారు.

బాలల సంరక్షణలో ముందుంటాం: ఎస్పీ

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

బాల్య న్యాయ చట్టం, పోక్సో చట్టం, పిల్లలకు సంబంధించిన ఇతర చట్టాలపై అవగాహన పెంపొందించేందుకు, పిల్లలతో వ్యవహరించే బాలల సంక్షేమ పోలీస్ అధికారులు, మహిళా సహాయక కేంద్రం సిబ్బంది, శక్తి టీమ్స్, జిల్లా ఎహెచ్‌టియు బందంతో ఒంగోలులోని జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు ముఖ్య అతిథిగా హాజరై.. మాట్లాడారు. కార్యక్రమంలో ఐసిడియస్ పిడి. యస్.సువర్ణ, సిడిపిఓ ఇవాజింలెన్, డిసిపిఓ దినేష్ పాల్గొన్నారు.



బాలల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ శ్రీనివాసరావు

అగర్వాల్స్ ఐ హాస్పిటల్‌లో బాలల దినోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలులోని అగర్వాల్స్ ఐ హాస్పిటల్ లో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ ఆర్ శ్రీనివాసరావు హాజరయ్యారు. భాష్యం స్కూల్ విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకలో వివిధ రకాల ఆటపోటీలు, వినోదాత్మక కార్యక్రమాలు నిర్వహించగా, పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ మనిషికి నయనం ఎంతో ముఖ్యమని, కళ్లను సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ బోయపాటి సుశీల, డాక్టర్ సాయి యశ్వంత్, డాక్టర్ శిరీష పాల్గొన్నారు.

హత్య కేసులో కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నాగులుప్పలపాడు మండలం చదలవాడ సమీపంలోని కేసినేనివారిపాలెంకు చెందిన దళితుడు మొలతోటి వెంకట్రావు హత్య కేసులో ఆయన కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం, భార్యకు ఎస్సి, ఎస్‌టి మంత్లీ పెన్షన్ మంజూరు చేస్తూ కలెక్టర్ పి.రాజాబాబు ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం తన కార్యాలయంలో జరిగిన సమావేశంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు వివరాలు వెల్లడించారు. 2024లో హతుడు వెంకటరావు భార్య మాధవికి 8 లక్షలా 25 వేల రూపాయల రిలీఫ్ ఇప్పించినట్లు తెలిపారు.



మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

డప్పు కళాకారుల మహాసభను విజయవంతం చేయాలి..

కెవిపిఎస్ ప్రకాశం జిల్లా కమిటీ పిలుపు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

ప్రకాశం జిల్లా డప్పు కళాకారుల ద్వితీయ మహాసభను విజయవంతం చేయాలని కెవిపిఎస్ ప్రకాశం జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఈ మహాసభ నవంబర్ 25న ఒంగోలు ఎల్బీజీ భవన్‌లో జరుగనుందని కెవిపిఎస్ జిల్లా కమిటీ శుక్రవారం నాడు ప్రకటించింది.జిల్లా అధ్యక్షులు జవాజీ రాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బి. రఘురామ్ మాట్లాడుతూ డప్పు కేవలం ఒక వాయిద్యం కాదు అది భారతీయ ప్రజా సంస్కృతికి, సామాజిక కదలికలకు ప్రాణం పోసే శబ్దం అని పేర్కొన్నారు. పండుగలు, ఊరేగింపులు, సామాజిక పోరాటాలు అన్నింటికీ డప్పు శబ్దమే నాంది అని, ఇతర సంగీత కళలకు ప్రభుత్వ గుర్తింపు లభించినప్పటికీ, ప్రాచీనమైన డప్పు కళ మాత్రం నిర్లక్ష్యం, వివక్షకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు అట్లూరి రాఘవులు, వి. మోజస్, టి రామారావు, కత్తి యోబు, అంగలకుర్తి సూరిబాబు, బ్రహ్మయ్య, కాకుమాను సుబ్బారావు, దేడ్ల నారాయణ, గడ్డం సాల్మన్, దాసరి రక్షణ కుమార్, బోయలపల్లి పెద్ద లాజర్ తదితరులు పాల్గొన్నారు.

మేఘ వర్షకు రాష్ట్రస్థాయి స్వర్ణ పతకం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు వేదికగా జరిగిన 69వ నేషనల్ స్కూల్ గేమ్స్ ఆర్చరీ అండర్-14 గర్ల్స్ విభాగంలో ఒంగోలు కి చెందిన కాట్రగడ్డ మేఘ వర్ష అసాధారణ ప్రతిభను ప్రదర్శించి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి స్వర్ణపతకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా శుక్రవారం నాడు జిల్లా కు చెందిన పలువురు క్రీడాకారులు ఆమె గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేశారు.

స్వర్ణాంధ్ర..స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలు

జిల్లాలో విస్తృతంగా చేపట్టాలి: కలెక్టర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాలను జిల్లాలో జయప్రదంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాల నిర్వహణపై జిల్లా, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో శుక్రవారం ఆయన స్థానిక కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. మరుగుదొడ్ల శుభ్రత, వ్యక్తిగత సామాజిక శుభ్రతపై ప్రజలకు విస్తృతమైన అవగాహన కల్పించాలని కలెక్టర్ చెప్పారు. నవంబర్ 19వ తేదీన వ్యక్తిగత మరుగుదొడ్ల దినోత్సవం దృష్టిలో ఉంచుకుని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రుతువులు మారే సమయంలో ఆరోగ్య సూత్రాలు పాటించే విధానంపై ప్రజలను చైతన్య పరచాలన్నారు. ప్రజల ఆరోగ్యంగా ఉన్నప్పుడే నవ సమాజం నిర్మించగలమన్నారు. తద్వారా అభివృద్ధి వైపు ప్రజలు నడిచే అవకాశం ఉంటుందన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలన్నారు. ప్రణాళిక ప్రకారం ఈ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాస్థాయి కార్యక్రమం నగరం మండలం ఎస్.వి. ఆర్ కళాశాలలో జరుగుతుందన్నారు. అధికారులంతా హాజరు కావాలన్నారు. సమావేశంలో సిపిఓ షాలేమురాజు, జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

కర్లపాలెం కానిస్టేబుల్ నరేంద్రకు అభినందన

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జాతీయ స్థాయిలో సత్తా చాటిన బాపట్ల జిల్లా కర్లపాలెం పోలీస్ కానిస్టేబుల్ వీరంకి నరేంద్రను జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అభినందించారు. గత నెల 8 నుండి 16వ తేది వరకు జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని శ్రీనగర్ పట్టణంలో షేర్-ఏ-కాశ్మీరీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన 10వ ఆల్ ఇండియా పోలీస్ జూడో క్లస్టర్ 2025లో పెన్‌కాక్ సిలాట్ విభాగంలో వీరంకి నరేంద్ర సత్తా చాటి గోల్డ్ మెడల్ సాధించాడు. స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలవగా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి మెడల్‌తో సత్కరించారు.